క్లుప్తంగా

హరితహారం లక్ష్యం పూర్తి చేయండి

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని అన్ని గ్రామాల్లో హరితాహారం లక్ష్యం విజయవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. బుధవారం ఆమె ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసీల్దార్ మహేశ్‌కుమార్ హాజరై దళితబంధు పథకం గురించి మాట్లాడారు. ఎంపీడీఓ శశిప్రభ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ శ్యాంకుమార్ పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చిలప్‌చెడ్ మండలంలోని గంగారం గ్రామ ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. బుధవారం పాఠశాల హెచ్‌ఎం, మండల నోడల్ అధికారి బాలరాజు, సర్పంచ్ కురుమ శేఖులు ఆధ్వర్యంలో 30 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, నర్సింలు, ఉపాధ్యాయులు సరిత, స్వప్న, నాగలత, కృష్ణవేణి, దీపిక, యాదగిరి, మార్కండేయ, పీఈటీ కృష్ణగౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

దళితబంధు సర్వే పక్కాగా చేయండి

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామాల్లో దళితబంధు కోసం ఎస్సీ సర్వే పకడ్బందీగా చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కౌడిపల్లిలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు మండలంలోని గిరిజన పంచాయతీలు కాకుండా 20 గ్రామ పంచాయతీల్లో 1, 237మంది ఎస్సీ కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. హరితహారం లక్ష్యం పూర్తి చేయాలని చెప్పారు. ఎంపీఓ కలీముల్ల జీపీఎస్‌లు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి



సమ్మె నోటీసు ఇస్తున్న ఆశవర్కర్లు

కౌడిపల్లి(నర్సాపూర్): ఆశ వర్కర్లకు రూ. 25వేలు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని కౌడిపల్లి పీహెచ్‌సీలో అధికారులకు ఆశవర్కర్లు సమ్మె నోటీసు అందజేశారు. బుధవారం మండల ఆశవర్కర్ల సంఘం అధ్యక్షురాలు చెన్నమ్మ ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో పీహెచ్‌ఎన్ రాణికి సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆశవర్కర్లు గ్రామాల్లో 24 గంటలు రాత్రి, పగలు తేడా లేకుండా పనిచేస్తారన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి డీఎంహెచ్‌ఓకు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు సుగుణ, పద్మ, రజియ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

హవేళీఘనపూర్(మెదక్): మండలంలోని మాచవరం జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ తెలిపారు. అలాగే మెదక్ మండలంలోని ర్యాలమడుగు, చిట్యాల, మంబోజిపల్లి, జానకంపల్లి, రాయిన్‌పల్లి, పాతూర్, అవుసులపల్లి తదితర గ్రామాల్లో సభ్యత్వ నిర్వహించామని పేర్కొన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మహేశ్, మండల అధ్యక్ష కార్యదర్శులు సంతోశ్, చంద్రశేఖర్, సిద్ధిరాములు, పోతారెడ్డి, పట్టణాధ్యక్షుడు పోత్తారెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గ్రామస్తులతో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- క్యాంపు కార్యాలయంలో ప్రజలతో కలిసి సంబరాలు

మెదక్ మున్సిపాలిటీ: గ్రామాల అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి మధిర గ్రామాలను, తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి నిధులు అందిస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల కొత్తగా పాపన్నపేట మండలంలోని శేరిపల్లి, తమ్మాయిపల్లి, జయపురం, కందిపల్లి గ్రామాలు గ్రామపంచాయతీలుగా ఏర్పాటయ్యాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ర్యాలీగా బయలుదేరి మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. అనంతరం టపాకాయలు కాల్చి ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ పట్టణాలను తలపించేలా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఉన్నట్లు చెప్పారు. చిన్న పంచాయతీలు ఏర్పాటుతో మధిర గ్రామాలు, తండాల్లో సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో పాపన్నపేట ఏఎంసీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు నర్సింలు, కిషన్ మల్లేశం, సురేందర్, లక్ష్మాగౌడ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

కొన్ని పత్రికలు చేసే అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, వాటిని నమ్మొద్దని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మెదక్‌లో ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇళ్లు లేని నిరుపేదల ఖాళీ స్థలంలో ఇళ్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షల ఆర్థిసాయం అందిస్తున్నారన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ప్రతిపక్షాలు, కొన్ని పత్రికలు చేస్తున్న అసత్య ప్రచారాలు చేస్తున్నాయన్నారు. దీనికి గడువు అయిపోయిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దరఖాస్తుదారులు తమతమ ప్రజాప్రతినిధులతో జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తులు పంపించవచ్చునని తెలిపారు.

ఎస్సీ కాలనీని గ్రామ పంచాయతీ చేయండి



కొల్చారం(నర్సాపూర్): ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులు కోరారు. మండలంలోని ఎస్సీ కాలనీ ని ప్రత్యేక గ్రామపంచాయతీగా చేయాలని వారు బుధవారం కౌడిపల్లిలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. నర్సయ్య, దుర్గయ్య, సామేల్, కిరణ్, తదితరులు ఉన్నట్లు తెలిపారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలో నానుసిత్య, సామ్యమార్లగడ్డతో పాటు మరికొన్ని తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆయా తండావాసులు వినతి పత్రం అందించారు.

బ్రాహ్మణ సంఘానికి భూమి ఇవ్వాలి

నర్సాపూర్: డివిజన్ స్థాయి బ్రాహ్మణ సంఘం నాయకులు బుధవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన క్వార్టర్‌లో కలిసి భూమి కేటాయించాలని కోరారు. బ్రాహ్మణ సంఘం డివిజన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌శర్మ, ప్రధాన కార్యదర్శి మాణిక్యశర్మలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యేను కలిసి డివిజన్ బ్రాహ్మణ సంఘం భవనానికి, గోశాల, ధ్యాన మందిరం నిర్మించేందుకు రెండెకరాల భూమి కేటాయించాలని కోరినట్లు చెప్పారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వివరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో హరిప్రసాద్‌శర్మ, మాణిక్యశర్మ, సంఘం బాధ్యులు ఉన్నారు.

చెట్ల నరికివేత



రోడ్డు పక్కన నరికివేసిన చెట్లు

శివ్వంపేట(నర్సాపూర్): రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన చెట్లను బుధవారం నరికివేశారు. మండల పరిధిలోని దొంతి – గుండ్లపల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న పచ్చని చెట్లను యథేచ్ఛగా నరికివేశారు. రోడ్డుకు పక్కన నీడనిచ్చే చెట్లను తొలగించిన వారికి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం పచ్చదనాన్ని పరిరక్షించేందుకు హరితహారం ద్వారా చెట్ల పెంపొందిస్తుంటే కొందరు వ్యక్తులు వాటిని ఇష్టారాజ్యంగా నరికివేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను కూల్చివేసి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌ఐ కిషన్ దృష్టికి తీసుకెళ్లగా.. రోడ్డు పక్కన చెట్లను నరికివేసిన విషయం మాదృష్టికి రాలేదని పరిశీలించి, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అధ్వానం.. అంగన్‌వాడీ భవనం



శిథిలావస్థలో ఉన్న భవనం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని లింగోజిగూడలోని శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనంలో ప్రాథమిక పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రం కూడా కొనసాగుతోంది. పెచ్చులూడుతూ ఉన్న భవనం వల్ల ప్రమాదం జరిగితే బాధ్యులేవరని ‘సాక్షి’ దినపత్రికలో ఈ నెల 3న కథనం ప్రచురితమైంది. దీంతో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశాలతో నూతనంగా నిర్మించిన భవనంలోకి పాఠశాలను సోమవారం మార్చారు. అంగన్‌వాడీ కేంద్రం మాత్రం శిథిలావస్థలో ఉన్న భవనంలోనే కొనసాగుతుంది. ప్రమాదం జరగకముందే గ్రామంలో ఉన్న కమ్యూనిటీ భవనంలోకి అంగన్‌వాడీ కేంద్రాన్ని తాత్కాలికంగా మార్చాలని సంబంధిత అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ఎస్టీ బాలికల మినీ గురుకులంలో 1 నుంచి 5వ తరగతుల్లో 2023 – 24 సంవత్సరానికి బ్యాక్‌లగ్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రీజనల్ కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, ప్రిన్సిపాల్ జమునారాణి తెలిపారు. ఈనెల 12లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 77939 47702, 95021 33531 ఫోన్ నంబర్లకు సంప్రదించాలన్నారు.

సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

మెదక్ కలెక్టరేట్: మెదక్ కలెక్టరేట్‌లో బుధవారం రేషన్ డీలర్లు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ.. కమీషన్‌ను రూ.140 లు పెంచడం హర్షనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన గంగుల ప్రభాకర్, మంత్రి హరీశ్‌రావు, గౌరవ రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

సమాచారం

నేడు నిజాంపేటలో సర్వసభ సమావేశం

నిజాంపేట(మెదక్): మండలంలోని పలు గ్రామాలకు చెందిన సమస్యలను చర్చించుకోవడానికి నేడు మండల సర్వసభ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు బుధవారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

పెద్దశంకరంపేట(మెదక్): ఈనెల 10న అర్హులైన వారందరికీ డబుల్‌బెడ్రూం ఇళ్లను కేటాయించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చేపట్టబోయే ధర్నాను విజయవంతం చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. బుధవారం పేటలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మెదక్‌లో జరిగే ధర్నాకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

హ్యాండ్ వాష్‌పై అవగాహన

తూప్రాన్: జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని పోతరాజుపల్లి పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, రక్ష సెక్యూరిటీ సిబ్బంది, హెచ్‌ఎం మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణమాఫీ సరే.. వడ్డీ సంగతేమిటీ?

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



ఆర్థిక సాయం చేస్తున్న రాజిరెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): బీఆర్‌ఎస్ ప్రభుత్వం సకాలంలో సాగు రుణాలు మాఫీ చేయకపోవడంతో వడ్డీ పెరిగిపోయిందని వడ్డీ సంగతి ఏం చేస్తారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం మండలంలోని తిమ్మాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గంగమ్మ ఆలయానికి రూ. 50వేలు ఆర్థిక సహాయం అందజేశారు. దీంతోపాటు సదాశివపల్లిలో ఇటీవల మృతి చెందిన నర్సాగౌడ్ భార్య అంజమ్మను, సాకలి రామయ్య కుటంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు, యూత్ అధ్యక్షుడు ధన్‌సింగ్, సాహెబ్‌పాషా, శేఖర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని తిరుమలాపూర్ శివారులోని సర్వే నంబర్ 1 లో పరంపోగు ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని కోరుతూ ఉమ్మడి జిల్లా సమాచార హక్కు చట్ట రక్షణ వేదిక సభ్యులు దుబాషి నాగరాజు తహసీల్దార్ గ్రేస్‌బాయికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించి, ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడానికి ఇవ్వాన్నారు. దీంతో పాటు ఎర్రకుంట, దయ్యాలమారి కుంట, బతుకమ్మ కుంటల భూములకు హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. సమాచార చట్ట రక్షణ వేదిక అధ్యక్షుడు దుబాషి రవికిరణ్, ఆర్‌వీఎస్ కమిటీ సభ్యులు ఉన్నారు.

నత్నాయపల్లిలో విషసర్పాలు

నర్సాపూర్ రూరల్: మండలంలోని నత్నాయపల్లిలోని ఎస్సీ కాలనీలో బుధవారం విష సర్పాలు కనిపించాయి. గ్రామానికి చెందిన సీపీఐ మండల కార్యదర్శి దుర్గయ్య ఇంటి ఆవరణలో పదికి పైగా పాములు వచ్చాయి. దీంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. కాలనీలో పిచ్చి మొక్కలు ఉండడంతో పాములు వచ్చాయని, పిచ్చి మొక్కలను తొలగించాలని కాలనీవాసులు అన్నారు.

అన్నదానం

మెదక్ మున్సిపాలిటీ: లయన్స్ క్లబ్ మెదక్ సిటిజెన్ ఆధ్వర్యంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మెదక్ సిటిజెన్ అధ్యక్షుడు కంతం మల్లేష్ పుట్టినరోజు సందర్భంగా మెదక్ మాత శిశు సంరక్షణ ఆస్పత్రిలో అన్నదానం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు మల్లేశం కుటుంబ సభ్యులు, సెక్రెటరీ కల్లూరి రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి కందుకూరి చంద్ర శేఖర్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, జగ్గారి సురేందర్, భూంరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

టీకాతో పశువులకు రక్షణ

మనోహరాబాద్(తూప్రాన్): పశువులకు సోకే తీవ్రమైన అంటువ్యాధుల్లో గాలికుంటు వ్యాధి ప్రధానమైందని ప్రభుత్వం గుర్తించి ముందస్తుగా టీకాలు వేస్తుందని మనోహరాబాద్ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి అన్నారు. పశువైద్యశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం మనోహరాబాద్‌లో బుధవారం పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. జేవీలో మంజుల, మాజీ ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ జావేద్ పాషా, నర్సాపూర్ ఆత్మకమిటీ డైరెక్టర్ రేణుక మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం వల్ల, పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి, పశువు ఆరోగ్యంగా, బలంగా తయారవుతుందని వెటర్నరీ ఏడీ వెంకటయ్య అన్నారు. బుధవారం ఆయన చిలప్‌చెడ్ మండలం సోమక్కపేట్‌లో నిర్వహిస్తున్న గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతీ పశువుకు టీకా ఇప్పించాలని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సురేశ్, ఓఎస్‌లు శంకర్, అరవింద్, పాల్గొన్నారు.

పాఠశాలలో మద్యం బాటిళ్లు



పగిలిన ఖాళీ సీసాలు

పాపన్నపేట(మెదక్): పాఠశాలలో పొద్దున బడికి వచ్చే విద్యార్థులకు పగిలిన మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. దీంతో గాంధారిపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని గాంధారిపల్లి ప్రాథమిక పాఠశాల రాత్రి అయిందంటే మందు బాబులకు అడ్డాగా మారుతోంది. కొంత మంది అనునిత్యం పాఠశాల తరగతి గదులు, వరండాలో మద్యం సేవిస్తూ.. ఖాళీ సీసాలు పగుల గొట్టి, గ్లాసులు పారేసి వెళ్తున్నారు. పొద్దున పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు వాటిని తొలగించేందుకు అవస్థలు పడుతున్నారు.

శాంపిల్స్ సేకరణ



పరిశ్రమ నుంచి వ్యర్థాలను సేకరిస్తున్న సిబ్బంది

శివ్వంపేట(నర్సాపూర్): కెమికల్ రసాయన వ్యర్థాలతో చెరువు నీరు కలుషితం కావడంతో పీసీబీ సిబ్బంది బుధవారం శాంపిల్స్ సేకరించారు. మండలంలోని నవాబుపేట గ్రామ పరిధిలో ఉన్న పలు కెమికల్ పరిశ్రమలకు చెందిన వ్యర్థాలు సాంబయ్య చెరువులోకి రావడంతో నీరు కలుషితమై చేప పిల్లలు మృతి చెందాయి. ఈ విషయం గురించి తెలుసుకున్న పీసీబీ సిబ్బంది చెరువు నీటి శాంపిల్స్ తో పాటు వివిధ పరిశ్రమల ద్వారా చెరువులోకి వస్తున్న వ్యర్థాల శాంపిల్స్ సేకరించారు. రిపోర్టుల ఆధారంగా సంబంధిత పరిశ్రమపై చర్యలు తీసుకుంటామని పీసీబీ ఈఈ కుమార్ పథక్ తెలిపారు.

బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలి

- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునదన్‌రావు

చేగుంట(తూప్రాన్): విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. చేగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే బుధవారం సందర్శించి కళాశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, ఇష్టమైన సబ్జెక్టులో పట్టు సాధించాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో నైపుణ్యం గల ఉపన్యాసకులతో బోధన జరుగుతుందని అవకాశం వినియోగించుకోవాలన్నారు. చదువుతో పాటు వ్యాయామం చేయడం అలవర్చుకోవాలని తెలిపారు. సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. మెదక్ పార్లమెంటరీ కమిటీ కో కన్వీనర్ సంతోష్, మండల అధ్యక్షుడు భూపాల్, నర్సింలు, దుబ్బాక నియోజకవర్గ కోకన్వీనర్ గోవింద్, సంతోష్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్, నాయుడు, సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ధ్వంసమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు**

తూప్రాన్: రెండు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైరును చోరీ చేసిన సంఘటన మండలంలోని కిష్టాపూర్‌లో బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కిష్టాపూర్ హల్దీవాగు సమీపంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలు బుధవారం తెల్లవారుజామున ధ్వంసం చేశారు. అందులోని విలువైన కాపర్ వైరును తీసుకెళ్లారు. ఉదయం పొలాల్లోకి వెళ్లిన రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని ఎస్‌ఐ శివానందం తెలిపారు.

◆ **ప్రత్యేక పూజల్లో దామోదర**

రేగోడ్(మెదక్): ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా మండలంలోని పెద్దతండా, సంగమేశ్వర తండా, పట్టే పొలం తండాల్లోని ఆలయాల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. గిరిజనులకు ప్రపంచ గిరిజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్, జెడ్పీటీసీ యాదగిరి, కోఆప్షన్ సభ్యుడు చోటుమియా, ఎంపీటీసీ శ్రీకాంత్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పీర్యానాయక్, ఉపసర్పంచ్ సంగ్యానాయక్, నాయకులు పాల్గొన్నారు.

◆ **ఈటల సమక్షంలో బీజేపీలోకి చేరుతా**

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో బుధవారం జెడ్పీటీసీ కార్యాలయంలో బీజేపీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ... బీజేపీ పార్టీ సరైన నాయకత్వం చూపుతుందని నమ్మి బీజేపీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో సుమారు 25 వేల మంది కార్యకర్తలతో కలిసి తాను బీజేపీలోకి చేరుతున్నట్లు తెలిపారు.

◆ **కాంగ్రెస్‌లో చేరికలు**

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని నర్సంపల్లి, నర్సంపల్లి తండాకు చెందిన ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారు పార్టీ దుబ్బాక ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ నాయకుడు యాదగిరి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వినోద్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు స్వామి, ఫిషర్‌మెన్ అధ్యక్షుడు సుధాకర్, పార్టీ మైనారిటీ మండలాధ్యక్షుడు రఫీక్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు శంకర్‌నాయక్ మండల కోఆర్డినేటర్ శ్రీధర్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, నాయకులు అన్వర్, కుమార్, అప్సర్, ఇమ్రాన్, శ్రీకాంత్, గణేశ్ పాల్గొన్నారు.

◆ **సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

హవేళీఘనపూర్: ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి అకౌంట్ తదితర వివరాలు అడిగితే చెప్పకూడదని, చెబితే అకౌంట్లలోని డబ్బులు లూటీ చేసే అవకాశం ఉంటుందని ఎస్‌ఐ ఆనంద్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని బూర్గుపల్లి పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మానవ హక్కుల ఉల్లంఘన, విద్యార్థులు చదువు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **సంకాపూర్ గొల్లకురుమ సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక**

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని సంకాపూర్ గ్రామంలో గొల్ల కురుమ సహకార సంఘం సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూమల్ల చిన్న మల్లేశం, ఉపాధ్యక్షుడిగా కొండాపురం నర్సింలు, కార్యదర్శిగా చిన్నశంకర్, డైరెక్టర్లుగా బాలవ్వ, చిన్న మల్లేశ్ యాదవ్, పర్స కోమురయ్య, మల్లయ్య, చింతల శ్రీశైలంను ఎన్నుకున్నారు.

◆ **సీసీ పనులు ప్రారంభం**

హవేళీఘనపూర్: మండల పరిధిలోని కొచ్చెరుతండాలో సీడీపీ నిధులతో మంజూరైన రూ.10లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ శేరి నారాయణరెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ తారాబాయి, సర్పంచ్‌లు మహిపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీకాంత్, మోహన్‌నాయక్, శ్రీనునాయక్, నరేందర్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

◆ **కొల్చారం తహసీల్దారుగా గఫర్ మియా**

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం నూతన తహసీల్దార్‌గా మహ్మద్ గఫర్ మియా బుధవారం పదవి బాధ్యతలను చేపట్టారు.

◆ **జూనియర్ కళాశాలలో మేరీ మాటీ –మేరీ దేశ్**

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో బుధవారం మేరీ మాటీ – మేరీ దేశ్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నర్సింలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ విద్యార్థులు 30 గ్రామాల నుండి తెచ్చిన మట్టిని అమృత వాటిక నిర్మాణానికి ఢిల్లీ పంపనున్నట్లు చెప్పారు. ఆజాద్‌కా అమృత్ మహోత్సం లో భాగంగా కళాశాల ప్రాంగణంలో 75 మొక్కలు నాటినట్లు తెలిపారు. అనంతరం పాపన్నపేటకు చెందిన బీఎస్‌ఎఫ్ అధికారి రాజేశ్ కుటుంబాన్ని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, లెక్చరర్లు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

◆ **ఎస్‌ఐని కలిసిన మహిళా సంఘం నాయకులు**

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట నూతన ఎస్‌ఐగా బాధ్యతలు తీసుకున్న నారాయణను బుధవారం బీఆర్‌ఎస్ మహిళా విభాగం నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు గంగా, నాయకురాలు శోభ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

◆ **నార్సింగి మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడిగా రాజేశ్‌గౌడ్**

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా రాజేశ్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చెరకు శ్రీనివాసరెడ్డి బుధవారం రాజేశ్‌గౌడ్‌కు ఉత్తర్వులు అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ నాయకుడు యాదగిరి, మండల కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వినోత్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు స్వామి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

◆ **ఎమ్మెల్యే చొరవతో రోడ్డు మరమ్మతు**

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో వర్షాలకు పాడైన రోడ్డుకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు చొరవతో ఆర్‌అండ్‌బీ అధికారులు మరమ్మతు పనులను చేశారు.

◆ **ఉల్లితిమ్మాయిపల్లి గ్రామ కమిటీ**

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఉల్లితిమ్మాయిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా సురేశ్, ప్రధాన కార్యదర్శిగా పుట్ట రాకేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నవీన్, స్టాలిన్, శ్రీనివాస్, అంజనేయులు, మహేశ్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

◆ **ఉచిత వైద్య శిబిరం**

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ఏదులపల్లి గ్రామంలో బుధవారం ఓ ప్రైవేట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ భూమయ్య ప్రారంభించారు. ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు.

◆ **దేశప్రగతిలో భాగస్వాములు కావాలి**

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని గ్రామాల్లో మేరీ మాటీ – మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్‌లు, ఎంపీపీ వినోదరెడ్డి జాతీయ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటారు.

◆ **ప్రభుత్వం న్యాయం చేయాలి**

మెదక్ కలెక్టరేట్: రాత్రింభవళ్లు సేవలందిస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని సెకండ్ ఏఎన్‌ఎంలు అన్నారు. రెగ్యులరైజ్ చేయాలని ఏఎన్‌ఎంలు చేస్తున్న ఆందోళనలో భాగంగా బుధవారం పట్టణంలోని హెడ్‌పోస్టాఫీస్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన గేట్ ఎదుట బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు.

◆ **బస్సు సర్వీసును నడపండి**

మనోహరాబాద్(తూప్రాన్): మేడ్చల్ నుంచి పరికిబండ మీదుగా తూప్రాన్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు సర్వీసును జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత దత్తత గ్రామం గౌతోజిగూడం వరకు పొడిగించాలని సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్‌లు మేడ్చల్ డీపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి త్వరలో బస్సు సర్వీసును నడుపుతామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

హరితహార లక్ష్యం చేరుకోవాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని అన్ని గ్రామాల్లో హరితాహారం లక్ష్యం విజయవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. బుధవారం ఆమె ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసీల్దార్ మహేశ్‌కుమార్ హాజరై దళితబంధు పథకం గురించి మాట్లాడారు. ఎంపీడీఓ శశిప్రభ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ శ్యాంకుమార్ పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చిలప్‌చెడ్ మండలంలోని గంగారం గ్రామ ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. బుధవారం పాఠశాల హెచ్‌ఎం, మండల నోడల్ అధికారి బాలరాజు, సర్పంచ్ కురుమ శేఖులు ఆధ్వర్యంలో 30 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, నర్సింలు, ఉపాధ్యాయులు సరిత, స్వప్న, నాగలత, కృష్ణవేణి, దీపిక, యాదగిరి, మార్కండేయ, పీఈటీ కృష్ణగౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

దళితబంధు సర్వే పక్కాగా చేయండి

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామాల్లో దళిబంధు కోసం ఎస్సీ సర్వే పకడ్బందీగా చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కౌడిపల్లిలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు మండలంలోని గిరిజన పంచాయతీలు కాకుండా 20 గ్రామ పంచాయతీల్లో 1, 237మంది ఎస్సీ కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. హరితహారం లక్ష్యం పూర్తి చేయాలని చెప్పారు. ఎంపీఓ కలీముల్ల జీపీఎస్‌లు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి



సమ్మె నోటీసు ఇస్తున్న ఆశవర్కర్లు

కౌడిపల్లి(నర్సాపూర్): ఆశ వర్కర్లకు రూ. 25వేలు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని కౌడిపల్లి పీహెచ్‌సీలో అధికారులకు ఆశవర్కర్లు సమ్మె నోటీసు అందజేశారు. బుధవారం మండల ఆశవర్కర్ల సంఘం అధ్యక్షురాలు చెన్నమ్మ ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో పీహెచ్ఎన్ రాణికి సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆశవర్కర్లు గ్రామాల్లో 24 గంటలు రాత్రి, పగలు తేడా లేకుండా పనిచేస్తారన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి డీఎంహెచ్‌ఓకు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు సుగుణ, పద్మ, రజియ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

హవేళీఘనపూర్(మెదక్): మండలంలోని మాచవరం జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ తెలిపారు. అలాగే మెదక్ మండలంలోని ర్యాలమడుగు, చిట్యాల, మంబోజిపల్లి, జానకంపల్లి, రాయిన్‌పల్లి, పాతూర్, అవుసులపల్లి తదితర గ్రామాల్లో సభ్యత్వ నిర్వహించామని పేర్కొన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మహేశ్, మండల అధ్యక్ష కార్యదర్శులు సంతోశ్, చంద్రశేఖర్, సిద్దిరాములు, పోతారెడ్డి, పట్టణాధ్యక్షుడు పోత్తారెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



క్యాంపు కార్యాలయం వద్ద గ్రామస్తులతో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- క్యాంపు కార్యాలయంలో ప్రజలతో కలిసి సంబురాలు

మెదక్ మున్సిపాలిటీ: గ్రామాల అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి మధిర గ్రామాలను, తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి నిధులు అందిస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల కొత్తగా పాపన్నపేట మండలంలోని శేరిపల్లి, తమ్మాయిపల్లి, జయపురం, కందిపల్లి గ్రామాలు గ్రామపంచాయతీలుగా ఏర్పాటయ్యాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ర్యాలీగా బయలుదేరి మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. అనంతరం టపాకాయలు కాల్చి ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ పట్టణాలను తలపించేలా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఉన్నట్లు చెప్పారు. చిన్న పంచాయతీలు ఏర్పాటుతో మధిర గ్రామాలు, తండాల్లో సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో పాపన్నపేట ఏఎంసీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు నర్సింలు, కిషన్ మల్లేశం, సురేందర్, లక్ష్మాగౌడ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

కొన్ని పత్రికలు చేసే అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, వాటిని నమ్మొద్దని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మెదక్‌లో ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇళ్లు లేని నిరుపేదల ఖాళీ స్థలంలో ఇళ్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షల ఆర్థిసాయం అందిస్తున్నారన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ప్రతిపక్షాలు, కొన్ని పత్రికలు చేస్తున్న అసత్య ప్రచారాలు చేస్తున్నాయన్నారు. దీనికి గడువు అయిపోయిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దరఖాస్తుదారులు తమతమ ప్రజాప్రతినిధులతో జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తులు పంపించవచ్చునని తెలిపారు.

ఎస్సీ కాలనీని పంచాయతీ చేయండి



కొల్చారం(నర్సాపూర్): ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులు కోరారు. మండలంలోని ఎస్సీ కాలనీ ని ప్రత్యేక గ్రామపంచాయతీగా చేయాలని వారు బుధవారం కౌడిపల్లిలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. నర్సయ్య, దుర్గయ్య, సామేల్, కిరణ్, తదితరులు ఉన్నట్లు తెలిపారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలో నానుసిత్య, సామ్యమార్లగడ్డతో పాటు మరికొన్ని తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆయా తండావాసులు వినతి పత్రం అందించారు.

బ్రాహ్మణ సంఘానికి భూమి ఇవ్వాలి

నర్సాపూర్: డివిజన్ స్థాయి బ్రాహ్మణ సంఘం నాయకులు బుధవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన క్వార్టర్‌లో కలిసి భూమి కేటాయించాలని కోరారు. బ్రాహ్మణ సంఘం డివిజన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌శర్మ, ప్రధాన కార్యదర్శి మాణిక్యశర్మలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యేను కలిసి డివిజన్ బ్రాహ్మణ సంఘం భవనానికి, గోశాల, ధ్యాన మందిరం నిర్మించేందుకు రెండెకరాల భూమి కేటాయించాలని కోరినట్లు చెప్పారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వివరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో హరిప్రసాద్‌శర్మ, మాణిక్యశర్మ, సంఘం భాద్యులు ఉన్నారు.

చెట్ల నరికివేత



రోడ్డు పక్కన నరికివేసిన చెట్లు

శివ్వంపేట(నర్సాపూర్): రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన చెట్లను బుధవారం నరికివేశారు. మండల పరిధిలోని దొంతి – గుండ్లపల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న పచ్చని చెట్లను యథేచ్ఛగా నరికివేశారు. రోడ్డుకు పక్కన నీడనిచ్చే చెట్లను తొలగించిన వారికి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం పచ్చదనాన్ని పరిరక్షించేందుకు హరితహారం ద్వారా చెట్ల పెంపొందిస్తుంటే కొందరు వ్యక్తులు వాటిని ఇష్టారాజ్యంగా నరికివేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను కూల్చివేసి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌ఐ కిషన్ దృష్టికి తీసుకెళ్లగా.. రోడ్డు పక్కన చెట్లను నరికివేసిన విషయం మాదృష్టికి రాలేదని పరిశీలించి, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అధ్వానం.. అంగన్‌వాడీ భవనం



శిథిలావస్థలో ఉన్న భవనం

వ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని లింగోజిగూడలోని శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనంలో ప్రాథమిక పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రం కూడా కొనసాగుతోంది. పెచ్చులూడుతూ ఉన్న భవనం వల్ల ప్రమాదం జరిగితే బాధ్యులేవరని »సాక్షి« దినపత్రికలో ఈ నెల 3న కథనం ప్రచురితమైంది. దీంతో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశాలతో నూతనంగా నిర్మించిన భవనంలోకి పాఠశాలను సోమవారం మార్చారు. అంగన్‌వాడీ కేంద్రం మాత్రం శిథిలావస్థలో ఉన్న భవనంలోనే కొనసాగుతుంది. ప్రమాదం జరగకముందే గ్రామంలో ఉన్న కమ్యూనిటీ భవనంలోకి అంగన్‌వాడీ కేంద్రాన్ని తాత్కాలికంగా మార్చాలని సంబంధిత అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

మెదక్ కలెక్టరేట్: మెదక్ కలెక్టరేట్‌లో బుధవారం రేషన్ డీలర్లు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ.. కమీషన్‌ను రూ.140 లు పెంచడం హర్షనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన గంగుల ప్రభాకర్, మంత్రి హరీశ్‌రావు, గౌరవ రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ఎస్టీ బాలికల మినీ గురుకులంలో 1 నుంచి 5వ తరగతుల్లో 2023 – 24 సంవత్సరానికి బ్యాక్‌లగ్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రీజనల్ కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, ప్రిన్సిపాల్ జమునారాణి తెలిపారు. ఈనెల 12లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 77939 47702, 95021 33531 ఫోన్ నంబర్లకు సంప్రదించాలన్నారు.

సమాచారం

నేడు నిజాంపేటలో సర్వసభ్య సమావేశం

నిజాంపేట(మెదక్): మండలంలోని పలు గ్రామాలకు చెందిన సమస్యలను చర్చించుకోవడానికి నేడు మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

పెద్దశంకరంపేట(మెదక్): ఈనెల 10న అర్హులైన వారందరికీ డబుల్‌బెడ్రూం ఇళ్లను కేటాయించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చేపట్టబోయే ధర్నాను విజయవంతం చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. బుధవారం పేటలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మెదక్‌లో జరిగే ధర్నాకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

హ్యాండ్ వాష్‌పై అవగాహన

తూప్రాన్: జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని పోతరాజుపల్లి పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, రక్ష సెక్యూరిటీ సిబ్బంది, హెచ్‌ఎం మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీకాతో పశువులకు రక్షణ

మనోహరాబాద్(తూప్రాన్): పశువులకు సోకే తీవ్రమైన అంటువ్యాధుల్లో గాలికుంటు వ్యాధి ప్రధానమైందని ప్రభుత్వం గుర్తించి ముందస్తుగా టీకాలు వేస్తుందని మనోహరాబాద్ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి అన్నారు. పశువైద్యశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం మనోహరాబాద్‌లో బుధవారం పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. జేవీలో మంజుల, మాజీ ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ జావేద్ పాషా, నర్సాపూర్ ఆత్మకమిటీ డైరెక్టర్ రేణుక మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం వల్ల, పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి, పశువు ఆరోగ్యంగా, బలంగా తయారవుతుందని వెటర్నరీ ఏడీ వెంకటయ్య అన్నారు. బుధవారం ఆయన చిలప్‌చెడ్ మండలం సోమక్కపేట్‌లో నిర్వహిస్తున్న గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతీ పశువుకు టీకా ఇప్పించాలని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సురేశ్, ఓఎస్‌లు శంకర్, అరవింద్, పాల్గొన్నారు.

బడిలో మద్యం బాటిళ్లు



వరండాలో పగిలిన ఖాళీ సీసాలు

పాపన్నపేట(మెదక్): పాఠశాలలో పొద్దున బడికి వచ్చే విద్యార్థులకు పగిలిన మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. దీంతో గాంధారిపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని గాంధారిపల్లి ప్రాథమిక పాఠశాల రాత్రి అయిందంటే మందు బాబులకు అడ్డాగా మారుతోంది. కొంత మంది అనునిత్యం పాఠశాల తరగతి గదులు, వరండాలో మద్యం సేవిస్తూ.. ఖాళీ సీసాలు పగుల గొట్టి, గ్లాసులు పారేసి వెళ్తున్నారు. పొద్దున పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు వాటిని తొలగించేందుకు అవస్థలు పడుతున్నారు.

శాంపిల్స్ సేకరణ



వ్యర్థాలను సేకరిస్తున్న సిబ్బంది

శివ్వంపేట(నర్సాపూర్): కెమికల్ రసాయన వ్యర్థాలతో చెరువు నీరు కలుషితం కావడంతో పీసీబీ సిబ్బంది బుధవారం శాంపిల్స్ సేకరించారు. మండలంలోని నవాబుపేట గ్రామ పరిధిలో ఉన్న పలు కెమికల్ పరిశ్రమలకు చెందిన వ్యర్థాలు సాంబయ్య చెరువులోకి రావడంతో నీరు కలుషితమై చేప పిల్లలు మృతి చెందాయి. ఈ విషయం గురించి తెలుసుకున్న పీసీబీ సిబ్బంది చెరువు నీటి శాంపిల్స్ తో పాటు వివిధ పరిశ్రమల ద్వారా చెరువులోకి వస్తున్న వ్యర్థాల శాంపిల్స్ సేకరించారు. రిపోర్టుల ఆధారంగా సంబంధిత పరిశ్రమపై చర్యలు తీసుకుంటామని పీసీబీ ఈఈ కుమార్ పథక్ తెలిపారు.

రుణమాఫీ సరే.. వడ్డీ సంగతేమిటీ?

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



ఆర్థిక సాయం చేస్తున్న రాజిరెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో సాగు రుణాలు మాఫీ చేయకపోవడంతో వడ్డీ పెరిగిపోయిందని వడ్డీ సంగతి ఏం చేస్తారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం మండలంలోని తిమ్మాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గంగమ్మ ఆలయానికి రూ. 50వేలు ఆర్థిక సహాయం అందజేశారు. దీంతోపాటు సదాశివపల్లిలో ఇటీవల మృతి చెందిన నర్సాగౌడ్ భార్య అంజమ్మను, సాకలి రామయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు, యూత్ అధ్యక్షుడు ధన్‌సింగ్, సాహెబ్‌పాషా, శేఖర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని తిరుమలాపూర్ శివారులోని సర్వే నంబర్ 1 లో పరంపోగు ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని కోరుతూ ఉమ్మడి జిల్లా సమాచార హక్కు చట్ట రక్షణ వేదిక సభ్యులు దుబాషి నాగరాజు తహసీల్దార్ గ్రేస్‌బాయికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించి, ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడానికి ఇవ్వాన్నారు. దీంతో పాటు ఎర్రకుంట, దయ్యాలమారి కుంట, బతుకమ్మ కుంటల భూములకు హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. సమాచార చట్ట రక్షణ వేదిక అధ్యక్షుడు దుబాషి రవికిరణ్, ఆర్‌వీఎస్ కమిటీ సభ్యులు ఉన్నారు.

నత్నాయపల్లిలో విషసర్పాలు

నర్సాపూర్ రూరల్: మండలంలోని నత్నాయపల్లిలోని ఎస్సీ కాలనీలో బుధవారం విష సర్పాలు కనిపించాయి. గ్రామానికి చెందిన సీపీఐ మండల కార్యదర్శి దుర్గయ్య ఇంటి ఆవరణలో పదికి పైగా పాములు వచ్చాయి. దీంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. కాలనీలో పిచ్చి మొక్కలు ఉండడంతో పాములు వచ్చాయని, పిచ్చి మొక్కలను తొలగించాలని కాలనీవాసులు అన్నారు.

అన్నదానం

మెదక్ మున్సిపాలిటీ: లయన్స్ క్లబ్ మెదక్ సిటిజెన్ ఆధ్వర్యంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మెదక్ సిటిజెన్ అధ్యక్షుడు కంతం మల్లేష్ పుట్టినరోజు సందర్భంగా మెదక్ మాత శిశు సంరక్షణ ఆస్పత్రిలో అన్నదానం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు మల్లేశం కుటుంబ సభ్యులు, సెక్రెటరీ కల్లూరి రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి కందుకూరి చంద్ర శేఖర్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, జగ్గారి సురేందర్, భూంరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలి

- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. చేగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే బుధవారం సందర్శించి కళాశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, ఇష్టమైన సబ్జెక్టులో పట్టు సాధించాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో నైపుణ్యం గల ఉపన్యాసకులతో బోధన జరుగుతుందని అవకాశం వినియోగించుకోవాలన్నారు. చదువుతో పాటు వ్యాయామం చేయడం అలవర్చుకోవాలని తెలిపారు. సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. మెదక్ పార్లమెంటరీ కమిటీ కో కన్వీనర్ సంతోష్, మండల అధ్యక్షుడు భూపాల్, నర్సింలు, దుబ్బాక నియోజకవర్గ కోకన్వీనర్ గోవింద్, సంతోష్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్, నాయుడు, సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం

తూప్రాన్: రెండు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైరును చోరీ చేసిన సంఘటన మండలంలోని కిష్టాపూర్‌లో బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కిష్టాపూర్ హల్దీవాగు సమీపంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలు బుధవారం తెల్లవారుజామున ధ్వంసం చేశారు. అందులోని విలువైన కాపర్ వైరును తీసుకెళ్లారు. ఉదయం పొలాల్లోకి వెళ్లిన రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని ఎస్‌ఐ శివానందం తెలిపారు.

◆ ప్రత్యేక పూజల్లో దామోదర

రేగోడ్(మెదక్): ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా మండలంలోని పెద్దతండా, సంగమేశ్వర తండా, పట్టీ పోలం తండాల్లోని ఆలయాల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. గిరిజనులకు ప్రపంచ గిరిజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్, జెడ్పీటీసీ యాదగిరి, కోఆప్షన్ సభ్యుడు చోటుమియా, ఎంపీటీసీ శ్రీకాంత్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పీర్యానాయక్, ఉపసర్పంచ్ సంగ్యానాయక్, నాయకులు పాల్గొన్నారు.

◆ ఈటల సమక్షంలో బీజేపీలోకి..

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో బుధవారం జెడ్పీటీసీ కార్యాలయంలో బీజేపీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ... బీజేపీ పార్టీ సరైన నాయకత్వం చూపుతుందని నమ్మి బీజేపీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో సుమారు 25 వేల మంది కార్యకర్తలతో కలిసి తాను బీజేపీలోకి చేరుతున్నట్లు తెలిపారు.

◆ కాంగ్రెస్‌లో చేరికలు

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని నర్సంపల్లి, నర్సంపల్లి తండాకు చెందిన ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు వారు పార్టీ దుబ్బాక ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ నాయకుడు యాదగిరి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వినోద్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు స్వామి, ఫిషర్‌మెన్ అధ్యక్షుడు సుధాకర్, పార్టీ మైనారిటీ మండలాధ్యక్షుడు రఫీక్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు శంకర్‌నాయక్ మండల కోఆర్డినేటర్ శ్రీధర్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, నాయకులు అన్వర్, కుమార్, అప్సర్, ఇమ్రాన్, శ్రీకాంత్, గణేశ్ పాల్గొన్నారు.

◆ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

హవేళీఘనపూర్: ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి అకౌంట్ తదితర వివరాలు అడిగితే చెప్పకూడదని, చెబితే అకౌంట్లలోని డబ్బులు లూటీ చేసే అవకాశం ఉంటుందని ఎస్‌ఐ ఆనంద్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని బూర్గుపల్లి పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మానవ హక్కుల ఉల్లంఘన, విద్యార్థులు చదువు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

◆ సంకాపూర్ గొల్లకురుమ సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని సంకాపూర్ గ్రామంలో గొల్ల కురుమ సహకార సంఘం సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూమల్ల చిన్న మల్లేశం, ఉపాధ్యక్షుడిగా కొండాపురం నర్సింలు, కార్యదర్శిగా చిన్నశంకర్, డైరెక్టర్లుగా బాలవ్వ, చిన్న మల్లేశ్ యాదవ్, పర్స కోమురయ్య, మల్లయ్య, చింతల శ్రీశైలంను ఎన్నుకున్నారు.

◆ సీసీ పనులు ప్రారంభం

హవేళీఘనపూర్: మండల పరిధిలోని కొచ్చెరుతండాలో సీడీపీ నిధులతో మంజూరైన రూ.10లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ శేరి నారాయణరెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ తారాబాయి, సర్పంచ్‌లు మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, మోహన్‌నాయక్, శ్రీనునాయక్, నరేందర్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

◆ కొల్చారం తహసీల్దారుగా గఫర్ మియా

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం నూతన తహసీల్దార్‌గా మహ్మద్ గఫర్ మియా బుధవారం పదవి బాధ్యతలను చేపట్టారు.

◆ జూనియర్ కళాశాలలో మేరీ మాటీ –మేరీ దేశ్

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో బుధవారం మేరీ మాటీ – మేరీ దేశ్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నర్సింలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ విద్యార్థులు 30 గ్రామాల నుండి తెచ్చిన మట్టిని అమృత వాటిక నిర్మాణానికి ఢిల్లీ పంపనున్నట్లు చెప్పారు. ఆజాద్‌కా అమృత్ మహోత్సం లో భాగంగా కళాశాల ప్రాంగణంలో 75 మొక్కలు నాటినట్లు తెలిపారు. అనంతరం పాపన్నపేటకు చెందిన బీఎస్‌ఎఫ్ అధికారి రాజేశ్ కుటుంబాన్ని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, లెక్చరర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

◆ ఎస్‌ఐని కలిసిన మహిళా సంఘం నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట నూతన ఎస్‌ఐగా బాధ్యతలు తీసుకున్న నారాయణను బుధవారం బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు గంగా, నాయకురాలు శోభ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

◆ నార్సింగి మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడిగా రాజేశ్‌గౌడ్

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా రాజేశ్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చెరకు శ్రీనివాసరెడ్డి బుధవారం రాజేశ్‌గౌడ్‌కు ఉత్తర్వులు అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ నాయకుడు యాదగిరి, మండల కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వినోత్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు స్వామి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

◆ ఎమ్మెల్యే చొరవతో రోడ్డు మరమ్మతు

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో వర్షాలకు పాడైన రోడ్డుకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు చొరవతో ఆర్‌అండ్‌బీ అధికారులు మరమ్మతు పనులను చేశారు.

◆ ఉల్లితిమ్మాయిపల్లి గ్రామ కమిటీ

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఉల్లితిమ్మాయిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా సురేశ్, ప్రధాన కార్యదర్శిగా పుట్ట రాకేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నవీన్, స్టాలిన్, శ్రీనివాస్, అంజనేయులు, మహేశ్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

◆ ఉచిత వైద్య శిబిరం

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ఏదులపల్లి గ్రామంలో బుధవారం ఓ ప్రైవేట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ భూమయ్య ప్రారంభించారు. ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు.

◆ దేశప్రగతిలో భాగస్వాములు కావాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని గ్రామాల్లో మేరీ మాటీ – మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్‌లు, ఎంపీపీ వినోదరెడ్డి జాతీయ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటారు.

◆ ప్రభుత్వం న్యాయం చేయాలి

మెదక్ కలెక్టరేట్: రాత్రింభవళ్లు సేవలందిస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని సెకండ్ ఏఎన్‌ఎంలు అన్నారు. రెగ్యులరైజ్ చేయాలని ఏఎన్‌ఎంలు చేస్తున్న ఆందోళనలో భాగంగా బుధవారం పట్టణంలోని హెడ్‌పోస్టాఫిస్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన గేట్ ఎదుట బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు.

◆ బస్సు సర్వీసును నడపండి

మనోహరాబాద్(తూప్రాన్): మేడ్చల్ నుంచి పరికిబండ మీదుగా తూప్రాన్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు సర్వీసును జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత దత్తత గ్రామం గౌతోజిగూడం వరకు పొడిగించాలని సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్‌లు మేడ్చల్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి త్వరలో బస్సు సర్వీసును నడుపుతామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.